BHARATH SAMACHAR DIGITAL

18, డిసెంబర్ 2025, గురువారం భారత్ సమాచార్

# ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డికి శుభాకాంక్షలు




**భారత్ సమాచార్, ప్రకాశం జిల్లా**: ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డికి కనిగిరి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డా సురేష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మీకు అప్పగించబడిన ఈ కీలక బాధ్యతను మీ విశాల రాజకీయ అనుభవంతో, దూరదృష్టితో, పార్టీ బలోపేతం దిశగా విజయవంతంగా నిర్వర్తిస్తారని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నాము. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, పార్టీని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నట్లు దొడ్డా సురేష్ తెలిపారు. మీ నాయకత్వంలో ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తెలుగు దేశం పార్టీ మరింత బలంగా ఎదగాలని, ప్రజల మన్ననలు సంపాదించాలని ఆకాంక్షించారు.

© 2025 Bharath Samachar